క్లుప్తంగా

బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్ చేస్తున్న జిల్లా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి

మంథని: బీజేపీ మంథని పార్టీ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, నాయకులు సబ్బని సంతోష్, నాంపల్లి రమేశ్, బోగోజు శ్రీనివాస్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

పెద్దపల్లిలో వేడుకలు

పెద్దపల్లిరూరల్: కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలోని జెండాకూడలిలో నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజ్‌గోపాల్, నాయకులు చిలారపు పర్వతాలు, దాడి సంతోష్, శ్రీకాంత్, రాకేశ్, రమేశ్, సతీశ్, సంపత్, శ్రీధర్, కుమార్, రాజు, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు

ఎలిగేడు: ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులను ప్రైవేటు ఎరువుల షాపులు, సహకార సంఘాల్లో అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి ఉమాపతి తెలిపారు. మండలంలోని ధూళికట్ట, ఎలిగేడు ప్రైవేటు ఎరువుల షాపులు, సహకార సంఘాల్లో గురువారం తనిఖీలు నిర్వహించి వివరాలు సేకరించారు. రైతులు ఈపాస్ మిషన్ ద్వారా ఆధార్‌కార్డు ఉపయోగించి ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. ఎరువుల విక్రయదారులు ఎరువుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని, స్టాకు రిజిస్టర్లను సవరించాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులు అందుబాటులో ఉంచాలని సూచించారు. సహకార సంఘాల కార్యదర్శులు కౌటి విక్రమ్, సిబ్బంది, పులి ఓదెలు, ఎరువుల షాపుల యజమానులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కార్మికసంఘం అధ్యక్షుడు కౌశికహరి కంపెనీ అధికారులను కోరారు. కేశోరాం హెచ్‌ఆర్ మేనేజర్ పార్థసారథిని గురువారం ఆయన చాంబర్‌లో కలిసి కార్మికుల సమస్యలపై చర్చించారు. అర్హులైన కార్మికులకు సీనియారిటీ ఆధారంగా రావాల్సిన బేసిక్‌లు, రేట్లు త్వరగా ఇచ్చి కార్మికులకు పదోన్నతి కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, దారం తిరుపతిరెడ్డి, ముల్కనూరి శ్రీధర్, శ్రీనివాస్, పెరుమాండ్ల రమేష్, హరీష్, తిరుపతి పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

సుల్తానాబాద్: గ్రామాల్లో పని చేస్తున్న డాక్టర్లు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు సూచించారు. సుల్తానాబాద్ ఎంపీడీవో సమావేశం మందిరంలో గురువారం వైద్యఆరోగ్యశాఖ, ఐకేపీ, పంచాయతీ కార్యదర్శులతో సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డాక్టర్ అనుదీప్, ఎంపీఓ ఫయాజ్ అలీ, హెల్త్ సూపర్వైజర్ వెంకట్ రెడ్డి, పీహెచ్ఎన్ లు రోజా. రాజేశ్వరి, సౌందర్య ఏఎన్ఎంలు ,పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఉన్నారు.

ఆశ్రమానికి వృద్ధురాలి తరలింపు



ఆశ్రమంలో చేర్పిస్తున్న ఆఫీసర్ స్వర్ణలత

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లిలోని ఈశ్వర్ వృద్ధాశ్రమంలో గురువారం కలెక్టర్ కోయ హర్ష, డీడబ్ల్యూవో రవూఫ్ ఖాన్ ఆదేశాలతో ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత భోజన్నపేటకి చెందిన వృద్ధురాలు మ్యాకల బుచ్చిమల్లును వృద్ధాశ్రమంలో చేర్పించారు.

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సెప్టిక్ ట్యాంకులో పడి మరణించిన బాలుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించి అండగా నిలవాలని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష కోరారు. గురువారం కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి వినతిపత్రం అందించారు. మృతుడి కుటుంబానికి రూ.10లక్షల పరిహారం అందించాలన్నారు. నాయకులు శ్రీనివాస్, స్వామి, సంపత్, ఖదీర్, రవి, అంజయ్య, సాయివంశీ రాకేశ్, రవి, రాజు, రవి ఉన్నారు.

పెద్దపట్నానికి మల్లన్న ముస్తాబు



ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానం (ఫైల్)



ముస్తాబైన ఖండేలరాయుడు

- 14న పట్నం, 15న అగ్నిగుండాలు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ నుంచి భక్తుల రాక



ఓదెల మల్లికార్జునస్వామి



ముస్తాబైన నందీశ్వరుడు

ఓదెల: పెద్దపల్లి జిల్లా భక్తుల కొంగుబంగారం ఓదెల మల్లికార్జునస్వామి పెద్దపట్నం ఈనెల 14న ఆదివారం, అగ్నిగుండం 15న తెల్లవారుజామున నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ నుంచి ఓదెల మల్లన్న ఉత్సవాలు ప్రారంభమై పెద్దపట్నం బ్రహ్మోత్సవాలతో ముగుస్తాయి. ప్రత్యేక అర్చకులతో ఆదివారం ఉదయం 9గంటల నుంచి గణపతిపూజ, పుణ్యహవాచనం, మంటపస్థాపన, వీరభద్రారాధన, రాత్రి 8గంటల నుంచి అర్ధరాత్రి వరకు ఒగ్గు పూజారులతో పెద్దపట్నం జరుగుతుంది. సోమవారం తెల్లవారుజామున 5గంటలకు అగ్నిగుండ ప్రజ్వలన, అగ్నిగుండం దాటడం కార్యక్రమాలు నిర్వహిస్తారు. 9గంటలకు మల్లికార్జున స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, హారతి మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

భక్తులకు సౌకర్యాలు..

పెద్దపట్నం, అగ్నిగుండం బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను తిలకించడానికి దర్శనం కోసం ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్దసంఖ్యలో వస్తారు. ఉత్సవాల సందర్భంగా మల్లికార్జునస్వామి, నందీశ్వరుడు, ఖండేలరాయుడు, సీతరామచంద్రస్వామి ముస్తాబయ్యారు. వస్థానంలో భక్తులకు నీడసౌకర్యం, గదుల సౌకర్యం, మంచినీటి, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఓదెల దేవస్థానానికి సికింద్రాబాద్, కొత్తగూడెం, కాజీపేట్, సిర్పూర్ కాగజ్‌నగర్‌ల నుంచి రైళ్ల సౌకర్యం ఉంది.

ఏర్పాట్లు చేశాం



ఆదివారం జరిగే మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేశాం. ఆలయ ప్రత్యేక అర్చకులతో కార్యక్రమాలు జరుగుతాయి. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి దర్శనం కోసం వచ్చే భక్తులకు గదులు, మంచినీరు, విద్యుత్, మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాం.

– మేకల మల్లేశంయాదవ్, జాతర చైర్మన్

ప్రత్యేక అర్చకులతో పూజలు



ఓదెల మల్లికార్జునస్వామి పెద్దపట్నం దర్శనం ఉత్సవాలకు వస్తున్న భక్తులకు ఏర్పాట్లు చేశాం. దర్శనం కోసం ఉదయం నుంచి ప్రత్యేక అర్చకులతో పూజలు ప్రారంభమవుతాయి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు గదులు, మంచినీరు, నీడ సౌకర్యం వసతులు ఏర్పాటు చేశాం.

– బి.సదయ్య, ఈవో, ఓదెల

తబితా ఆశ్రమంలో 'బండి' జన్మదిన వేడుకలు



దుస్తులు అందజేస్తున్న కందుల సంధ్యారాణి

రామగుండం: కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలోని తబితా ఆశ్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు దుస్తులు అందజేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఇదిలా ఉండగా ఆశ్రమానికి అదనంగా మరో గేటు (ద్వారం), మరిన్ని వాష్‌రూమ్స్ నిర్మాణం చేపట్టాలని, అందుకయ్యే ఖర్చు చెల్లిస్తానని హామీ ఇస్తానని ఆశ్రమ నిర్వాహకుడికి వీరేందర్‌నాయక్‌కు తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆశ్రమంలో సౌకర్యాల కల్పనకు కృషిచేస్తానని సంధ్యారాణి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేర్గు హన్మంత్‌గౌడ్, కౌన్సిల్ సభ్యులు గాండ్ల ధర్మపురి, మిట్టపల్లి సతీశ్, బాణాల స్వామి, గుండబోయిన భూమన్న, కోదూరి రమేశ్, పైతరి రాజు, చిలువేరు కుమార్, సిద్ధ లింగన్న, సిలివేరి రాజు, శ్రీకాంత్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్మికుడి మృతికి నివాళి

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2ఏరియా ఓసీఎం–1 బేస్ వర్క్‌షాప్‌లో జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహించిన ఎండీ హుస్సేన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం ఆయన ఆత్మశాంతి కోసం తోటి కార్మికులు, అధికారులు నివాళి అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. హెచ్‌వోడీ సత్యనారాయణ, జక్కుల దామోదర్‌రావు, రమేశ్, అజీజ్, శ్రీనివాస్, రఘు కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

గ్రామీణ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సుల్తానాబాద్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిసారించి, అభివృద్ధి పరుస్తున్నారని కనీస సౌకర్యాలు కల్పిస్తున్నారని పీసీసీ ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పట్టణంలోని పూసాలలో రూ.42లక్షలతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రానున్న రోజుల్లో పెద్దపల్లి బైపాస్ నిర్మాణంతో పాటు పత్తిపాక రిజర్వాయర్‌ను, సుల్తానాబాద్ అభివృద్ధికి వెనుకాడేది లేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, కమిషనర్ వేణుమాధవ్, డీఈ మధుమతి, క్లస్టర్ హెచ్ఎం కవిత, తిరుపతిరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మిరాజమల్లు, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మినుపాల ప్రకాశ్‌రావు, సాయిరి మహేందర్, అంతటి అన్నయ్యగౌడ్, దన్నా నాయక్, దామోదర్‌రావు, చిలుక సతీశ్, అబ్బయ్య గౌడ్, ముస్త్యాల రవీందర్, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, సిద్ధ తిరుపతి, కుమార్ కిషోర్, రవీందర్, రాజయ్య, మహ్మద్ రఫీక్ పాల్గొన్నారు.

రైతుల సౌకర్యార్థం చెరువుకు మరమ్మతు

సుల్తానాబాద్‌రూరల్: రైతులకు సక్రమంగా చెరువు నీరు అందించేందుకు మత్తడికి మరమ్మతు చేయడంతో పాటు సాంబయ్యపల్లికి వెళ్లేందుకు చెరువు కట్టపై బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి చెరువు కట్టను గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చెరువు కట్ట నుంచి నీరు లీక్ అవుతోందని రైతులు తెలిపారని, చెరువు కట్టను అభివృద్ధి చేసి మత్తడిని నిర్మించడంతో పాటు సాంబయ్యపల్లి, గొల్లపల్లి గ్రామాలకు గర్రెపల్లి మీదుగా చెరువు కట్టపై నుంచి వెళ్లేందుకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానన్నారు. దీనిపై ఎస్సారెస్పీ అధికారులతో చర్చించారు. కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్‌రావు, అనూష, జానీ, వెంకటేషం, సతీశ్, ఎస్సారెస్పీ అధికారులు, రైతులు ఉన్నారు.

రాజకీయాలకతీతంగా పట్టణాభివృద్ధి

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంగా అవతరించిన పెద్దపల్లి పట్టణాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 8, 9వ వార్డుల్లో గురువారం వార్డు సందర్శన కార్యక్రమాన్ని కౌన్సిలర్లు భాగ్యలక్ష్మి, కల్పనతో కలిసి నిర్వహించారు. వార్డుల పరిధిలోని ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, ఏఈ సతీశ్, మేనేజర్ శివప్రసాద్, కౌన్సిలర్లు అధికారులు, పాల్గొన్నారు.

వైభవంగా పెద్దమ్మ బోనాలు

సుల్తానాబాద్: పట్టణంలోని సుగ్లాంపల్లిలో గురువారం రాత్రి పెద్దమ్మ బోనాలు ముదిరాజ్‌లు వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు బోనం ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు.

మాక్ డ్రిల్‌ను పరిశీలించిన డీఎంఎస్



పరిశీలిస్తున్న డీఎంఎస్, ఆర్జీ–1 జీఎం

గోదావరిఖని: అత్యవసర పరిస్థితుల్లో స్పందించాల్సిన తీరుపై నిర్వహించిన మాక్‌డ్రిల్‌ను డీఎంఎస్ నాగేశ్వర్‌రావు, ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. జీడీకే–5 ఓసీపీ పరిశీలించి ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ వివరాలను తెలుసుకున్నారు. రీజియన్ సేఫ్టీ జీఎం గుప్తా, ప్రాజెక్టు అధికారి కె.చంద్రశేఖర్, డీజీఎం రామస్వామి, కాలరీ మేనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ అధికారి శ్రీనివాస్, సర్వే అధికారులు పాల్గొన్నారు.

ఏపీఏ గని సందర్శన



ఏపీఏ గనిలో మైన్స్ సేఫ్టీ డైరెక్టర్ నాగేశ్వర్‌రావు

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఏపీఏ గనిని గురువారం సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ రీజియన్ మైన్స్ సేఫ్టీ డైరెక్టర్ (మైనింగ్) ఎం.నాగేశ్వర్‌రావు, డీడీఎంఎస్(మైనింగ్) బి.వెంకన్న సందర్శించారు. గనిలోని 1వ సీమ్ ప్యానల్–3లో చేస్తున్న సాల్వేజింగ్ పనులు, తీసుకుంటున్న భద్రత చర్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రత పరంగా తీసుకుంటున్న చర్యలను జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు అధికారి కె.నాగేశ్వర్ రావును అడిగి తెలుసుకున్నారు. 3వ సీమ్ పంచ్‌ఎంట్రీని సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. ఏరియా ఇంజనీర్ బి.సీతారామం, ప్రాజెక్టు ఇంజనీర్ టి.రఘురాం, ఎస్‌వోఎం కె.జనార్దన్, భద్రతాధికారి ఎం.రమేశ్ పాల్గొన్నారు.

24గంటలు వైద్యసేవలు అందించాలి

పాలకుర్తి: మండలంలోని పుట్నూర్ గ్రామానికి చెందిన యువకులు గురువారం కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిశారు. పుట్నూర్ గ్రామంలోని పీహెచ్‌సీ ద్వారా పాలకుర్తి, అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాలకు ప్రస్తుతం అందిస్తున్న వైద్యసేవలను 24గంటలు అందుబాటులో ఉండేలా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. మండల పరిధిలోని ప్రజలు రాత్రివేళల్లో అత్యవసర వైద్యసేవల కోసం పెద్దపల్లి, కరీంనగర్ పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. అదేవిధంగా గ్రామశివారులో నూతనంగా నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం గోడ నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి



యంత్రాన్ని ప్రారంభిస్తున్న జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశిత లక్ష్యాల సాధనలో ముందుండాలని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ సూచించారు. రక్షణతో జీడీకే–1, 3వ గనిలో నూతన ఎస్‌డీఎల్ యంత్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జీవితకాలం ముగిసిన యంత్రాల స్థానంలో నూతన యంత్రాలను యాజమాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. రూ.40లక్షలు వెచ్చించి దిగుమతి చేసుకున్నట్లు పేర్కొన్నారు. కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఏరియా ఇంజినీర్ డి.వెంకటేశ్వర్‌రావు, సివిల్ డీజీఎం వరప్రసాద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, గని మేనేజర్ రమేశ్, అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న నరేశ్

జ్యోతినగర్: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మోటార్ రంగ కార్మికుల భద్రతకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మోటారు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఇ.నరేశ్ డిమాండ్ చేశారు. గురువారం ఎన్టీపీసీ రామగుండం ఆటోనగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా అనేక కేటగిరీల్లో వాహనాలను నడుపుతున్న కార్మికులు ఆటో, మోటారు రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం 2019 మోటారు ఎంవీ యాక్టు తీసుకువచ్చిందని, వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 14న ఎన్టీపీసీ రామగుండం ఏరియాలో నిర్వహించే మూడో జిల్లా మహాసభలను కార్మికవర్గం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిలుక శంకర్, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.కొమురయ్య, ఎడ్ల రవికుమార్, మురళి, ఖలీం, ఫజల్, అజీమ్, బాలకృష్ణ, దేవేందర్ పాల్గొన్నారు.

హక్కులను కాలరాస్తున్న ఎన్టీపీసీ



మాట్లాడుతున్న బాబర్ సలీంపాషా

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ రామగుండం సంస్థ కాంట్రాక్టు కార్మికుల హక్కులను కాలరాస్తుందని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకుడు, ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశికహరి ఆరోపించారు. గురువారం ప్రాజెక్టు లేబర్ గేట్ రోడ్‌లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. యాజమాన్యం, కాంట్రాక్టర్లు కుమ్మక్కయ్యారని, డబ్బులకు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అన్ని సంఘాల నాయకులు ఐక్యంగా నిలిచి కార్మిక హక్కులు సాధించేందుకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఇతర ప్రాంతాల కాంట్రాక్టర్లు పనులు పొంది ఒప్పందం ప్రకారం అలవెన్సులు చెల్లించడం లేదని, యాజమాన్యం వెంటనే కాంట్రాక్టర్లతో సమావేశమై అలవెన్సులు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. డిపెండెంట్ కార్మికులకు పూర్తిస్థాయిలో అలవెన్సులు చెల్లించడంతో పాటు ఒప్పందంలోని ప్రతి అంశాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జనరల్‌బాడీ సమావేశంలో పలు అంశాలపై తీర్మానం చేసి ఎన్టీపీసీ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జేఏసీ నాయకులు చిలుక శంకర్, నాంసాని శంకర్, భూమయ్య, భూమల్ల చందర్, రాజమల్లయ్య, నాగభూషణం, గీట్ల లక్ష్మారెడ్డి, బుచ్చన్న, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు గురువారం బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఎస్సై స్వామి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. అపరిచిత వ్యక్తులు ఫోన్‌చేసి వ్యక్తిగత వివరాలు చెప్పొద్దని సూచించారు. అనంతరం సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండేందుకు వీలుగా పలు సూచనలతో రూపొందించిన పోస్టర్ ఆవిష్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్, హెచ్‌ఎం.అఫ్జల్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ధర్మారం: సిద్దిపేట బార్ అసోసియేషన్ సభ్యుడు రవికుమార్‌పై పోలీసులు చేసిన దాడికి నిరసనగా ధర్మారం మండలం నందిమేడారం జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం మాట్లాడుతూ న్యాయవాదిపై దాడి చేసిన పోలీసుపై కేసు నమోదు చేయాలన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జాయింట్ కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి ప్రకాశ్, కార్యదర్శి సంపత్, సీనియర్ న్యాయవాదులు లింగారెడ్డి, అశోక్, సరిత, రజిత, రాంబాబు పాల్గొన్నారు.

గోదావరిఖనిలో..

గోదావరిఖనిటౌన్: సిద్దిపేటలో న్యాయవాదిపై అక్కడి పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ ఖని న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు. ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ బంద్‌లో భాగంగా గోదావరిఖనిలోని అదనపు జిల్లా న్యాయస్థానం, సబ్ కోర్టు, మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్‌లోని అన్ని కోర్టుల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. అనంతరం మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్ ఎదుట అఖిల భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. ఐలు జాతీయ కౌన్సిల్ సభ్యురాలు చందాల శైలజ, న్యాయవాదులు ప్రకాశ్, ప్రదీప్‌కుమార్, షహనవాజ్, పుర్మ శ్రీనివాస్, భూమయ్య, మురళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

మంథని: రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబుపై జెడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధు అసత్య ఆరోపణలు చేస్తే ఆయన ఇంటిని ముట్టడిస్తామని కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు.

కృతజ్ఞత శుభాకృతిని విజయవంతం చేయండి

మంథని: మంథని విద్యార్థి యువత సంస్థను స్థాపించి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 15న ఏర్పాటు చేసిన కృతజ్ఞత శుభాకృతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఫ్రెండ్స్ క్లబ్‌లో జరిగే కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

గోదావరిఖనిటౌన్: 30ఏళ్ల నుంచి ఉన్న విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు రావడంతో స్థానిక కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ ఇటీవల విద్యుత్ అధికారులకు సమస్య వివరించారు. దీంతో విద్యుత్ అధికారులు, సిబ్బంది గురువారం స్థానిక పరశురాంనగర్ పరిధిలో శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు.

పాఠశాలలో వనమహోత్సవం

ఓదెల: మండలంలోని కొలనూర్ హైస్కూల్‌లో వనమహోత్సవంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం మొక్కలు నాటారు.

బీఎంఎస్ మహాసభ విజయవంతం చేయండి

రామగిరి: బీఎంఎస్ 28వ ద్వైవార్షిక మహాసభలను 14న నిర్వహించనున్నామని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. అనంతరం మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి సింగరేణి కార్మికుడు, బీఎంఎస్ నాయకుడు మామిడి స్వామి రూ.5వేలు విరాళం అందజేశారు.

రజతోత్సవాలు విజయవంతం చేయాలి

సుల్తానాబాద్‌రూరల్: హైదరాబాద్‌లో ఈ నెల 20న జరిగే శ్రీవైష్ణవ సంఘం రజతోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కాందూరి వాసు కోరారు. సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల రంగనాయకస్వామి ఆలయంలో గురువారం సంఘం నాయకులు సమావేశమయ్యారు. జిల్లాల నుంచి బస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలి



నియామక పత్రం ఇస్తున్న జీఎం .సుధాకర్‌రావు

రామగిరి: సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరమని, చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావొద్దని, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆర్జీ–3 జీఎం ఎస్.సుధాకర్‌రావు అన్నారు. జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం 14 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ స్థాయికి తగ్గట్టుగా పనిచేస్తూ సూపర్‌వైజర్ల ఆదేశాలు పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, డీవైపీఎం గుర్రం శ్రీహరి, జూనియర్ అసిస్టెంట్ క్రాంతి కిరణ్, గుర్తింపు సంఘం ప్రతినిధులు జూపాక రాంచందర్, సాయికృష్ణ పాల్గొన్నారు.